# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 49 ప్రకాశం, మంగళవారం 18-11-2025 పేజిలు : 4 వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఈనెల 19న కడప జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



కడప జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 19న పర్యటించనున్నారు. పెండ్లిమర్రి మండలంలో 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధులను సీఎం విడుదల చేయనున్నారు. హార్టికల్చర్ పట్ల అవగాహన పెంచేందుకు రైతులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## బాలకృష్ణని ఏమైనా అంటే సహించేది లేదు



వైసీపీకి శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తన అభిమాన నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జోలికి వస్తే చర్మం ఒలిచేస్తామంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను బాలయ్య అభిమానిగా ఈ హెచ్చరిక చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. హిందూపురంలో బాలకృష్ణపై కొందరు వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఈ వివాదం మొదలైందని రాజు పేర్కొన్నారు. "హిందూపురంలో కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారు. దీంతో ఆవేశానికి లోనైన మా కార్యకర్తలు వైసీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇది మీకు, మీ అధినేతకు కూడా మా హెచ్చరిక" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, హిందూపురంలోని వైసీపీ కార్యాలయంతో పాటు, పార్టీ ఇన్చార్జ్ దీపిక రెడ్డి భర్త కార్యాలయంపై కూడా టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## నవంబర్ 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల జమ

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు శుభవార్త. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు విడుదలపై క్లారిటీ వచ్చింది. నవంబర్ 19న అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఏపీ ప్రభుత్వం జమ చేయనుంది. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురంలో జరిగే కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత డబ్బులు విడుదల చేస్తారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి ఈ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పీఎం కిసాన్ యోజన 21వ విడత నిధులు నవంబర్ 19న ప్రధాని మోదీ విడుదల చేయనున్నారు.

ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు సైతం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ఆ రోజే విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5 వేలకు.. కేంద్ర ప్రభుత్వం అందించే రూ.2 వేలు కలిపి.. మొత్తం రూ.7 వేల రూపాయలను రైతుల బ్యాంక్ ఖాతాల్లో నవంబర్ 19న జమ చేయనున్నారు. ఆగస్ట్ నెల ప్రారంభంలో మొదటి విడత నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

మరోవైపు 46 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నారు. ఈ నేపథ్యంలో అన్నదాత సుఖీభవ పథకం స్టేటస్ చెక్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం రైతుల https://annadathasukhibhava. ap.gov.in/వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. ఇందులో అనే ఆప్షన్ మీద క్లిక్ చేయాలి. అప్పుడు ఆధార్ కార్డు నంబర్ వివరాలు అడుగుతుంది. ఆధార్ కార్డు నంబరు ఎంటర్, కాప్చా నమోదు చేసిన తర్వాత.. ఆ పక్కనే ఉన్న సెర్చ్ బటన్ నొక్కాలి.

అనంతరం అర్హుల వివరాలు కనిపిస్తాయి. రైతు పేరుతో పాటుగా జిల్లా, మండలం, గ్రామం వివరాలు తెలుస్తాయి. అలాగే పథకం స్టేటస్ తెలుస్తుంది. ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయ్యిందా, చేయించుకోవాలా అనే వివరాలు కూడా అందుబాటులో ఉంటాయి. వీటితో పాటుగా అన్నదాత సుఖీభవ తొలి విడత డబ్బులు పడ్డాయా లేదా అనే వివరాలతో పాటుగా ఏ బ్యాంక్ అకౌంట్లోకి పడ్డాయనే వివరాలు కూడా తెలిసేలా అధికారులు అవకాశం కల్పించారు. మరోవైపు పీఎం కిసాన్ యోజనతో కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తొలివిడత రూ.7000, రెండో విడత రూ.7000, మూడో విడత కింద రూ.6000 అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.


క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దినపత్రిక

కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం

ముఖ్య అతిథి : శ్రీ ఎం. హనుమంతరావు గారు
డి.ఎస్.పి(సత్తెనపల్లి)



తేది : మంగళవారం, నవంబర్ 25, 2025

సమయం : ఉదయం 11:00 గంటలకు

స్థలం : డోర్ నెంబర్- 20-2-81, పరివర్తన స్కూల్ ఎదురుగా, నరసరావుపేట రోడ్డు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.

రిపోర్టర్లులకు , మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు ఇదే మా ఆహ్వానం

BY CEO & EDITOR
K.VARA PRASAD - 9849707349


## .మహా మహిమాన్వితం గాయత్రి నామ స్మరణం

– శోభాయమానంగా విశ్వ కళా భారతి వార్షికోత్సవం:



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** 24 బీజాక్షరాలు గల గాయత్రి మహా మంత్రం అత్యంత మహా మహిమాన్విత మైనదని అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది , శేష శ్రీధర్ శర్మ మాట్లాడుతూ గాయత్రి మంత్ర జపం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, గాయత్రిని విశ్వామిత్రుడు ఎలా దర్శించగలిగాడు, గాయత్రి 24 తత్వాలు వాటి ప్రయోజనాలు వంటి ఎన్నో అంశాలను శేష శ్రీధర్ శర్మ వివరించారు. అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ చేస్తున్న సాహిత్య కృషిని వక్తలు అభినందించారు,

ఎన్ వి సీతారామ శర్మ... ఉషశ్రీ జ్యోతి ప్రజ్వలన చేశారు, జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నా
పంతుల జగన్నాథ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

.జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ జి వి శివా రెడ్డి , ఉప గ్రంథ పాలకురాలు కాళహస్తి సంపూర్ణ, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు,

మార్తాటి ఈశ్వరీ గోపాల రావును విశ్వ కళా భారతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు,, జిల్లా
ఖజానా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథ రావు...జంధ్యాల కామేశ్వరి తదితరులు పోతన విరచిత భాగవత పద్యాలను హృద్యంగా మృదు మధురంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కాపురం: గజ్జలకొండ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** మార్కాపురం మండలంలోని గజ్జలకొండ రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ఉదయం అనుమానాస్పద పరిస్థితుల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. రైల్వే ట్రాక్ పక్కన మృతదేహం పడిఉండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే రైల్వే అధికారులకు, రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.

సూచన అందుకున్న వెంటనే రైల్వేపోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహం గుర్తింపు, మరణానికి గల కారణాలు, ఘటన సమయం వంటి అంశాలపై పోలీసులు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. ఇది ప్రమాద మృతుడా, ఆత్మహత్యా లేక ఇతర కారణాల వలన జరిగినదా అనే విషయం స్పష్టతకు రావాల్సి ఉంది.

పూర్తి వివరాలు తెలియేందుకు పోలీసులు సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీతో పాటు రైల్వే రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. మృతుడి గుర్తింపు కోసం స్థానికులకు మరియు సమీప స్టేషన్లకు సమాచారం పంచారు.....

## ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు.. ఏవో అబ్దుల్ రహీం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**పట్టణం లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలను అతిక్రమించిన వ్యాపారస్తుల వద్ద రూ.6.6 లక్షల విలువ గల వివిధ రకాల ఎరువుల అమ్మకాలను నిలిపివేస్తూ నోటీసులనుజారీ చేశారు.మండలంలోని ఆయా రైతు సేవా కేంద్రాల్లో 120 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. అవసరమైతే వెంటనే మార్క్ఫెడ్ ద్వారా ఎరువులను తెప్పిస్తామన్నారు. ఎరువుల వ్యాపారస్తులు ఎంఆర్ పి అదనంగా ఎరువులను అమ్ముతున్నారని తమ దృష్టి కి తెస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపారు.

## చెప్టా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షేక్ షంషూర్



**కనిగిరి ,నవంబర్ 17 , క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని స్థానిక న్యూ వాటర్ ట్యాంక్ మూడవ లైన్ లో వాహనాలు వెళ్లడానికి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్న రోడ్డుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో చెప్ట నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా రహమతుల్లా, బూత్ ఇంచార్జ్ సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, కందురోల్లపల్లి జిలాని, పఠాన్ ఖాజావలి, దిల్ దార్, షేకీబ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్! డుమ్మా కొడుతున్న అధికారులు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి , రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమానికి కొందరు అధికారులు డుమ్మా కొడుతున్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం లో తనతో పాటు జిల్లా అధికారులు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ప్రజల నుంచి స్వీకరిస్తారు. కానీ మండల స్థాయిలో కొందరు అధికారులు బిజీగా ఉండటం వలన ఏమో గాని కార్యక్రమానికి హాజరు కావడంలేదు.సోమవారం తహ సిల్దార్ వి. లావణ్య, ఏం పిడిఓ,ఐసిడిఎస్ ,గృహ, ఇరిగినేషన్ ,వెలుగు, ఆర్డబ్ల్యూఎస్ ,శాఖల సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. విద్యుత్తు, వైద్య, విద్య,వ్యవసాయ శాఖ, ఆర్ అండ్ బి, వెలుగు, తదితర శాఖల అధికారులు విధులకు గైర్హాజర య్యారు.

## గృహ, పట్టణ కమిటీ సమావేశం




**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటన సందర్భంగా కేరళ రాష్ట్రం లోని కొచ్చి లో హెూటల్ తాజ్ కొచ్చిన్ ఇంటర్నేషనల్ లో కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం, కొచ్చిన్ స్మార్ట్ మిషన్ లిమిటెడ్ గ్రేటర్ కొచ్చిన్, డెవలప్మెంట్ అథారిటీ, కొచ్చి మునిసిపల్ కార్పొరేషన్, కొచ్చి మెట్రో రైల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కనరా బ్యాంక్ తదితర సంస్థల ప్రతినిధులతో కేరళ రాష్ట్రంలో గృహ మ పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలైన %–% స్వచ్ఛ భారత్ మిషన్%–%అర్బన్ అమృత్ , అమృత్2.0, పి ఎం ఏ వై అర్బన్, పిఎం ఎస్ వి ఏ నిధి, ఎన్ యు డి ఎం, పి ఎం ఈ బస్ సేవవంటి పథకాల పురోగతి, అమలు స్థితి సమీక్ష, కొచ్చి నగర పాలనలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ,కార్యకలాపాల నిర్వహణ, పనితీరు పరిశీలన, కొచ్చి మునిసిపల్ కార్పొరేషన్ యొక్క మానవ వనరుల సామర్థ్యం, ఆదాయ సాధన, బడ్జెట్ నిర్వహణపై అధ్యయనం, కొచ్చి మెట్రో పురోగతి సమీక్ష, కొచ్చి నగరంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీ నివారణకు వ్యూహాలు రూపొందించడం,. సిపిడబ్ల్యుడి ఎన్బిసిసి , హెచ్ యు డి సి ఓసంస్థల పనితీరు, కార్యకలాపాల సమీక్ష వంటి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....** తాడేపల్లి సెంటర్ కార్యాలయంలో అధిష్టాన పెద్దలు శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి పార్టీ (%ాజుజ%)మెంబర్ ఉడుముల కోటిరెడ్డి వారి వెంట వచ్చిన పలువురు....

## న్యాయ విజ్ఞాన సదస్సు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు నవంబర్ 17న నిర్వహిస్తున్న న్యాయ విజ్ఞాన సదస్సు మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల భవనములో న్యాయ విజ్ఞాన సదస్సు సోమవారం జరిగి%శీ%ది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పోకూరి.కోటయ్య, ముప్పవరపు కిషోర్, యస్. కె. జమీర్ పాల్గొని మాట్లాడుతూ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 విధి విధానాలను గురించి వివరించారు. తల్లిదండ్రులతో పాటు సమాజంలో ఉన్న సీనియర్ సిటిజెన్సును గౌరవించడం పౌరులుగా మన బాధ్యత అని అన్నారు. జీవిత భద్రత కల్పించడం మెయింటెన్స్ తో పాటుగా ఆస్తిని కాపాడుకునే హక్కు కలిగి ఉంటారని వివరించారు. పిల్లలు తల్లిదండ్రులు పట్ల సీనియర్ సిటిజన్స్ పట్ల సామాజిక బాధ్యత కలిగి సమాజంలో మెలగాలని సూచించారు. ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల అధ్యక్షులు చిమ్మిరి నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరి ఇంటూరి. మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరునికి భస్మాభిషేకం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**

, శ్రీ గంగా సమేత స్కంద పురి సోమేశ్వర సోమేశ్వరాలయంలో కార్తీకమాసం ప్రారంభం నుంచి సోమేశ్వర స్వామికి ఆలయ అర్చకులు విశిష్ట పూజలు, అభిషేకాలను నాలుగో సోమవారం నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజావన స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు భస్మాభిషేకం, కుంభం, సాయంత్రం నందీశ్వరునికి అభిషేకం, ప్రదోషకాల పూజలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువ జాము నుంచి కార్తీకదీపం వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## కార్తీక మాస పూజలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**

పట్టణం లోని స్థానిక పామూరు రోడ్ లో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాల లో కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం కార్తీక మాస పూజలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిష్టతో దీపాలు వెలిగించి శివలింగాన్ని పూలతో అలంకరించి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని,అలాగే విద్యార్థులు చిన్ననాటి నుండే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ కార్తీక సోమవారాలు పరమశివునికి ప్రీతికరమైన రోజులని ఈ మాసంలో చేసే పూజలకి, దానాలకు పుణ్యం లభిస్తుందని తెలిపారు.విద్యార్థులు చిన్ననాటి నుండే దానగుణం కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్రబాబు డీన్,ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగులకు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్న వైద్య సిబ్బంది




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణములోని ప్రాంతీయ వైద్యశాలలో ఎక్స్ రే గది వద్ద రోగులకు అదనంగా కూర్చోవడానికి బల్లలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇక్కడకు వైద్య సేవల కోసం వందల సంఖ్యలో వస్తుంటారు. వైద్యుల దగ్గర జబ్బుల నిర్ధారణ కొరకు రోగులు ఎక్స్ రే ల కొరకు పంపిస్తుంటారు. గంటల తరబడి నిలబడాలంటే నానా అగచాట్లు పడుతున్నారు. ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు తరుచూ సమీక్ష సమావేశాలను దిశ నిర్దేశం చేస్తున్నారు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల చిరాకు చెందకుండా చక్కగా మాట్లాడి వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. రోగులకు మౌలిక వసతులను కల్పించాలని పదేపదే ఆదేశిస్తున్నారు. రోగులకు బల్లలు, మంచినీటి వసతి, తదితర వాటిని కల్పించడంలో విఫలం అవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్వహించిసమస్యను పలు మార్లు వైద్యాధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సిబ్బంది రోగులకు బల్లలు, ప్రతినిధి వసతిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## గ్రీన్ హెూమ్ కార్యాలయంను సందర్శించిన టిటిడి చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** నగరము కదా కారులో పోతా ఆటోలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగుతున్న సోపార్వత కళ్యాణానికిముఖ్యఅతిథిగా విచ్చేసినతిరుపతి తిరుమల దేవస్థానం చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు నెల్లూరు లో ఉన్న గ్రీన్ హెూమ్ కార్యాలయాన్నిసోమవారంసందర్శించినారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బొల్లినేని హజరత్ నాయుడు ,డైరెక్టర్లు బొల్లినేని హరిబాబు నాయుడు ,బొల్లినేని ఆనంద నాయుడు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని వెంకట రామారావు ,బొల్లినేని వెంకట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** నగరములోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో టీవీ5 ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం సోమవారం వైభవోపేతంగా జరిగింది.కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తో పాటు మంత్రిఆనంరామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. శివ పార్వతుల ఆశీస్సులను అందుకున్నారు.

# భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు..

**బోయళ్ళ నారాయణరెడ్డి (సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్)**






**పామూరు, నవంబర్ 17, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం సి ఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి ధర్మపత్ని సావిత్రి, కుమారులు వెంకట సాయి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి అక్కయ్య మహాలక్ష్మమ్మ లు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వాములకు, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోయిళ్ళ నారాయణరెడ్డి కి స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్లు గుత్తి వెంకట రాజ, కావిటి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17వ తేదీ బోయిళ్ళ నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా నరసింహులు, వరికూటి హనుమంతరావు, తోట రవి, నీరు కట్టు నాయబ్ రసూల్, కంబాల రోశయ్య స్వామి, ఓగూరి నరసింహారావు, ఓగురి కొండలు,మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పొగాకు పంట నియంత్రణ అవగాహన సదస్సు





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రిజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని
మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు పోగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలనికోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ , జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. రబ్బానీ రైతులు పాల్గొన్నారు.

# భక్తులకు ప్రసాద వితరణ.. ఆకుపాటి రమణయ్య





**పామూరు, నవంబర్ 16, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి ఆలయం నందు భక్తులకు ప్రసాద వితరణ ను పాముురు పట్టణ టిడిపి నాయకులు, రియాల్టర్ ఆకుపాటి రమణయ్య వారి కుటుంబ సభ్యులు చేశారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పామూరు శివాలయం నందు ఉభయ దాతగా భక్తులకు ప్రసాద వితరణ ప్రతి సంవత్సరం రియల్టర్ ఆకుపాటి రమణయ్య కుటుంబ సభ్యులు జరుపుతారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు నాయబ్ రసూల్, ఉపాధ్యాయులు గద్దె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యాశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** ఆరోగ్య శాఖమంత్రిని కోరిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ , ని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు.. గిద్దలూరు పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయుటకు, మరియు కొమరోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, మరియు కంభం ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని ఇప్పటికే ప్రతిపాదనలు అందించానని అందుకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే తో పాటు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి , యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు , మంత్రిని కలిశారు..



## సినిమా



# 'కాపాడే వాడే చంపడం మొదలుపెడితే'.

రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్ గా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా "టార్టాయిస్". రిత్విక్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో శ్రీనివాస్ అవసరాల, ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్, ఎన్ వి ఎల్ క్రియేషన్స్ పతాకం పై శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి మరియు రామిశెట్టి రాంబాబు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సోమవారం (నవంబర్ 17) ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా జరిగాయి. అలాగే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత చంద్రబోస్ గారు లిరిక్స్ అందించగా అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ ""టార్టాయిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. చాలా డిఫరెంట్ కథ, దర్శకుడు రిత్విక్ కుమార్ కథ చెప్పిన విధానం చాలా బాగుంది. ఇంత మంచి కథతో వస్తున్నా మా నిర్మాతలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు గార్లకి కంగ్రాట్స్. ఈ చిత్రం నా కెరీర్ కి మంచి కిక్ ఇస్తుంది" అని తెలిపారు.దర్శకుడు రిత్విక్ కుమార్ మాట్లాడుతూ "మా సినిమా పూజ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా మిత్రులకు స్వాగతం. "టార్టాయిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. రాజ్ తరుణ్ గారికి కెరీర్ లో బెస్ట్ సినిమా అవుతుంది. శ్రీనివాస్ అవసరాల, ధన్య బాలకృష్ణ, హీరోయిన్ అమృత చౌదరి క్యారెక్టర్స్ చాలా బలంగా ఉంటాయి. కొత్త స్క్రీన్ ప్లే తో డిఫరెంట్ కథ తో మంచి థ్రిల్లర్ చిత్రం ఇది. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తాం. ఈరోజు మా చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ ను కూడా విడుదల చేసాం. నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు గార్లకి నా ధన్యవాదాలు.నిర్మాతలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు గార్లు మాట్లాడుతూ "మా "టార్టాయిస్" చిత్రం ఈ రోజు ప్రారంభం అయింది. మాకు కథ చాలా బాగా నచ్చింది. త్వరలో షూటింగ్ ప్రారంభం అవుతుంది. మా దర్శకుడు రిత్విక్ కుమార్ పై మాకు పూర్తి నమ్మకం ఉంది. రాజ్ తరుణ్ గారితో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు.





# చలికాలంలో క్యాప్సికమ్ తింటే ఈ వ్యాధులకు బైబై చెప్పొచ్చు..!

క్యాప్సికమ్‌లో లుటిన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు కనిపిస్తాయి. ఇవి కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. శక్తి ప్రదాతగా పని చేస్తుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ నిరోధంలో సహాయకారి. ఈ కూరగాయలో ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తాయి. ఎర్ర క్యాప్సికమ్‌లో కనిపించే క్యాప్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్ చర్మాన్ని హానికరమైన కిరణాల నుండి రక్షిస్తుంది. క్యాప్సికమ్‌లో విటమిన్లు ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల రక్తహీనత వస్తుంది. కానీ క్యాప్సికమ్‌లో ఉండే ఐరన్ కంటెంట్ రక్తహీనత ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది.

క్యాప్సికమ్‌లో యాంటీఆక్సిడెంట్ లైకోపీన్, విటమిన్లు సి, ఎ లకు మంచి మూలం. ఈ పోషకాలన్నీ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. అంతేకాదు.. బరువు తగ్గడానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. బరువు పెరగడంతో ఇబ్బంది పడుతున్న వారు తమ ఆహారంలో క్యాప్సికమ్‌ను చేర్చుకోవచ్చు. వీటిని తినడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది.క్యాప్సికమ్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కూడా రక్షించడంలో సహాయపడతాయి. వాటిలో అపిజెనిన్, లూపియోల్, క్యాప్సియేట్, కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు.




# వెల్లుల్లి స్ప్రేతో ఇంట్లో దోమలు చిటికెలో పరార్.

వర్షాకాలం, శీతాకాలాల్లో వాతావరణం చల్లగా ఉండటం వల్ల దోమలు, కీటకాలు ఇంట్లోకి ప్రవేశిస్తుంటాయి. ఇవి ఇంట్లోకి ప్రవేశిస్తే చికాకు కలిగిస్తాయి. అందుకే వీటిని వదిలించుకోవడానికి చాలా మంది మార్కెట్లో లభించే రసాయన స్ప్రేలను ఉపయోగిస్తుంటారు. ఈ స్ప్రేల ఘాటు వాసన, విషపూరిత పదార్థాలు పిల్లలు, పెంపుడు జంతువులకు హానికరం కావచ్చు. ఇటువంటి పరిస్థితిలో ఇంట్లో సులభంగా లభించే వెల్లుల్లిని ఉపయోగించి సహజ స్ప్రేని తయారు చేసుకోవచ్చు. ఈ వెల్లుల్లి స్ప్రే ఇంట్లోకి ప్రవేశించిన కీటకాలను సమర్థవంతంగా పారదోలుతాయి.వెల్లుల్లి స్ప్రే

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సహజ సమ్మేళనం కీటకాలకు అస్సలు ఇష్టం ఉండదు. అందుకే వెల్లుల్లిని దోమలు, ఈగలు, చీమలు వంటి క్రిమి కీటకాలను తరిమికొట్టడానికి ఉపయోగించవచ్చు. అలాగే వెల్లుల్లి స్ప్రేలో ఎండిన మిరపకాయలను కూడా జోడించవచ్చు. వీటిల్లో క్యాప్సైసిన్ కంటెంట్ కీటకాలపై మండే ప్రభావాన్ని చూపుతుంది. ఈ రెండింటి మిశ్రమంతో తయారు చేసిన స్ప్రే కీటకాలను సులభంగా తరిమికొట్టడంలో ప్రభావవంతంగా పని చేస్తుంది. ఇతర రసాయన స్ప్రేని ఉపయోగించాల్సిన అవసరం లేదు.

వెల్లుల్లి స్ప్రే ఎలా తయారు చేయాలంటే?

5-6 వెల్లుల్లి రెబ్బలు, 2-3 ఎండు మిరపకాయలు లేదా 1 టీస్పూన్ మిరపకాయల పొడి, 1 లీటరు నీళ్లు తీసుకోవాలి. ముందుగా వెల్లుల్లి, మిరపకాయలను బ్లెండర్‌లో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత ఒక పాత్రలో ఒక లీటరు నీళ్లు పోసి గ్యాస్ స్టవ్ మీద ఉంచి, అందులో తరిగిన వెల్లుల్లి, మిరపకాయలు వేసి 5-10 నిమిషాల పాటు మంట మీద మరిగించాలి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి స్ప్రే బాటిల్‌లో పోయాలి. ఇంట్లో కీటకాలు, సాలెపురుగులు కనిపించిన ప్రతిచోటా ఈ స్ప్రేను పిచికారీ చేయాలి. మీరు దీన్ని కిటికీలు, తలుపులు, గోడలు, వంటగది, చెత్త డబ్బాల చుట్టూ కూడా పిచికారీ చేయవచ్చు. రోజుకు కనీసం 2 నుండి 3 సార్లు ఉపయోగించవచ్చు. మీకు కావాలంటే ఈ స్ప్రేలో కొన్ని చుక్కల సిట్రోనెల్లా, పిప్పరమెంటు, యూకలిప్టస్ వంటి ఎసెన్షియల్ నూనెను కూడా కలపవచ్చు. ఇది సువాసనను పెంచడంతోపాటు దాని ప్రభావాన్ని మరింత అధికం చేస్తుంది.ఈగలు, కీటకాలను తరిమికొట్టడానికి ఒక స్ప్రే బాటిల్‌లో వెనిగర్, నిమ్మరసం, నీటితో కలిపి ఈగలు తరచుగా వచ్చే ప్రదేశాలలో పిచికారీ చేయాలి. దీనిలోని ఆమ్ల లక్షణాలు కీటకాలు ఇంట్లోకి రాకుండా నిరోధిస్తాయి. వేప, లవంగాలు కూడా కీటకాలను తరిమికొట్టడంలో సహాయపడతాయి. మీరు ఈ రెండింటినీ కలిపి రుబ్బుకుని, నీటితో కలిపి, కీటకాలు ఎగురుతున్న ప్రదేశాలలో పిచికారీ చేయవచ్చు.

# క్లీన్ స్వీప్ భయం..

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ టీమిండియా తీసుకున్న ఆ నిర్ణయం ఏంటి? గువాహటి టెస్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపనుందో తెలుసుకుందాం.నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి.టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.



# జనవరిలోనే ఉమెన్ క్రికెట్ ఫైర్..

మహిళల క్రికెట్‌కు కొత్త ఊపునిచ్చిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (%బ్లూ%) నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. మూడు సీజన్లలో అభిమానులను స్టేడియంలకు రప్పించిన ఈ మెగా టోర్నమెంట్ నాలుగో ఎడిషన్ వచ్చే ఏడాది జనవరి 7 నుంచే ప్రారంభం కానుంది. ఈసారి ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించగా, టోర్నమెంట్ తేదీలు, వేదికలపై నిర్వాహకులు కసరత్తు పూర్తి చేశారు. %బ్లూ% నాలుగో సీజన్ జనవరి 7 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనుంది.వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో పురుషుల టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుండడంతో, %బ్లూ% షెడ్యూల్‌ను ఒక నెల ముందుకు జరిపారు. ఈసారి %బ్లూ% మ్యాచ్‌లు మూడో సీజన్ మాదిరిగా కాకుండా, రెండు నగరాల్లో నిర్వహించే అవకాశం ఉంది. రెండు దశల్లో జరిగే ఈ మెగా ఈవెంట్‌కు ముంబై, బరోడా వేదికలుగా ఎంపికయ్యాయి. మొదటి దశ నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి.రెండో దశ బరోడాలోని కోటంబి గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి ఫిబ్రవరి 3 ఫైనల్ వరకు మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అయితే టోర్నమెంట్ ప్రారంభ తేదీ, వేదికలపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.నాలుగో సీజన్ వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్లాబ్స్ ప్రకారం.. ఒక క్రికెటర్‌కు గరిష్టంగా రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో అద్భుతంగా ఆడిన టీమిండియా సభ్యురాలు స్మృతి మంధానను ఆర్‌సీబీ రికార్డు ధర రూ.3.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మను యూపీ వారియర్స్ విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఒక ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే, వారి పర్స్ నుంచి రూ.9.75 కోట్లు తీసివేస్తారు. నలుగురిని రిటైన్ చేస్తే రూ.8.75 కోట్లు, ముగ్గురిని రిటైన్ చేస్తే రూ.7.75 కోట్లు, ఇద్దరిని రిటైన్ చేస్తే రూ.6 కోట్లు కట్ అవుతుంది.

వేలానికి ముందు వివిధ జట్ల పర్స్‌లో మిగిలిన డబ్బు వివరాల్లోకి వెళితే.. ఈసారి వేలంలో ఎక్కువ డబ్బుతో బరిలోకి దిగుతున్న జట్టు యూపీ వారియర్స్. ఈ జట్టు కేవలం శ్వేత షెరావత్‌ను (రూ.50 లక్షలు) మాత్రమే రిటైన్ చేసుకుంది. అందుకే వారి పర్స్‌లో అత్యధికంగా రూ.14.5 కోట్లు మిగిలి ఉన్నాయి.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.